https://vijayamdaily.com
# విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
బుధవారం / మార్చి 15 / 2023
https://vijayamdaily.com



## ప్రభుత్వాన్ని దింపాలని రంకెలేస్తే
# దిగిపోతుందా..?

నువ్వు పదవిలో ఉన్నప్పుడు అభివృద్ధి చేసింది ఏమీలేదు...

3లో...

ఆ లిస్ట్‌లో నీ పేరు లేదు..

తట్టెడు మట్టి పోసిన దాఖలాలు ఉన్నాయా..?

రానున్న 4నెలల్లో అశ్వారావుపేట ను వెలుగు జిలుగులతో అభివృద్ధి చేసి చూపిస్తా..

ఆర్టీఏ సబ్ సెంటర్ ప్రారంభోత్సవంలో మాట్లాడిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

అశ్వారావుపేట/భద్రాద్రికొత్తగూడెం (ప్రతినిధి-విజయంన్యూస్)

రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు చేసిందేమీ లేదని, ప్రభుత్వాన్ని గద్దె దింపాలని రంకెలేస్తే నీకు భయపడి ప్రభుత్వం దిగిపొద్దా అని రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొన్నారు. తొలుత అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం ముష్టిబండ గ్రామంలోని పెద్దచెరువు కట్టపై గల అభయాంజనేయ స్వామి వారిని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ దర్శించుకున్నారు

## బీఆర్ఎస్
# డకౌట్ ఖాయం..!

- మీ కథేంది... మీ చరిత్రేందో... మాకు తెల్వదా...?
- పెయిడ్ ఆర్టిస్టులు... ప్యాకేజీ ఆర్టిస్టులను పెంచి పోషించేది ఎవరు..?
- మంత్రి ఓ వర్గం.. మీరోక వర్గం.. మీలో సఖ్యత ఉందా..?
- విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ నేతలకు కౌంటర్ ఇచ్చిన పొంగులేటి వర్గనేతలు మువ్వా, బేబిస్వర్ణకుమారి, పిడమర్తి రవి, డాక్టర్ కోటా రాంబాబు


3లో...

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

పెయిడ్ ఆర్టిస్టులు.... ప్యాకేజీ ఆర్టిస్టులను పెంచి పోషించే మీరా...? పొంగులేటి శీనన్న గురించి మాట్లాడేది... మీ కథేంది...మీ చరిత్ర ఏందో...? పదవులు పొందేందుకు మీరు ఎలాంటి అడ్డదారులు తొక్కారో అన్ని విషయాలు మాకు తెలియవా...? చర్చకు సిద్దం అని అంటున్నారు.. మేము సిద్దంగా ఉన్నాం, కచ్చితంగా రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ డకౌట్ కావడం ఖాయమని, గతంలో మాదిరిగా ఒకటి అర సీటు కూడా దక్కనివ్వబోమంటూ ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి వర్గీయులు బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయబాబు,మాజీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి,

# బాలికలకందరు చదవుల్లో సక్సెస్ కావాలి

వైరా రెసిడెన్షియల్ స్కూల్ లో మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన పొంగులేటి

(వైరా/ఖమ్మం-విజయంన్యూస్)


3లో..

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి వైరా మండలంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వైరా పట్టణంలోని బాలికల రెసిడెన్షియల్ కళాశాల లో మినరల్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు పట్టణ కేంద్రంలో శ్రీరాములు కోటయ్య, మేకల వీరభద్రం కుటుంబాలను పరామర్శించారు. ముసలిమడుగు గ్రామంలో ఇటీవల చనిపోయిన వేల్పుల వెంకటమ్మ కుటుంబాన్ని పరామర్శించారు. కేజీ సిరిపురం గ్రామంలో వైరా మాజీ జెడ్పిటిసి సభ్యులు తూము వెంకటేశ్వరరావు ఇంటి వద్ద ఏర్పాటుచేసిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమాభివద్దే
# లక్ష్యంగా పనిచేయాలి

ప్రభుత్వ పథకాలనుప్రజలకు అందే విధంగా చూడాలి

పెండింగ్ పనులన్నింటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలి

నియోజకవర్గ ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే రేగా సమీక్షా సమావేశం..

(మణుగూరు/భద్రాద్రికొత్తగూడెం-విజయంన్యూస్)


3లో...

ప్రజల సంక్షేమాభివద్దే లక్ష్యంగా ప్రతి ఒక్క అధికారి, ఉద్యోగి పనిచేయాలని, ప్రజలకు సేవకులం గనకా ప్రతి ఒక్కరు సేవే మార్గంగా ప్రజలకు సేవలందించాలని ప్రభుత్వం చీఫ్ విఫ్, పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు సూచించారు. మంగళవారం తన క్యాంఫ్ కార్యాలయంలో ప్రభుత్వ అధికారులతో ఎమ్మెల్యే రేగా కాంతారావు సమీక్ష సమావేశం నిర్వహించారు.. నియోజకవర్గం లోని అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఎక్కడెక్కడ పనులు నిలిచిపోయాయి వాటికి సంబంధించిన పనుల ప్రోగ్రెస్ పై దృష్టి సారించాలని అధికారులను సూచించారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక

# నూతన మార్గాన్ని చూపిన తత్వవేత్త కారల్ మార్క్స్

## సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్

## మార్క్స్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**(ఖమ్మం-విజయం న్యూస్):**

ప్రపంచ గమనానికి నూతన మార్గాన్ని చూపిన మహోన్నత తత్వవేత్త కారల్ మార్క్స్ అని ఆయన మార్గం అన్ని సమస్యలకు పరిష్కారమని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. మార్క్స్ మరణించి 140 ఏళ్లు అయిన తర్వాత మార్క్స్ చెప్పిన ఆర్థిక సిద్ధాంతం వైపు ప్రపంచంలోని పెట్టుబడిదారి దేశాలు సైతం చూస్తున్నాయంటే ఆయన గొప్పతనం అవగతమవుతుందన్నారు. కారల్ మార్క్స్ 140వ జయంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి ఎస్కే జానిమియా అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచంలో తిరుగుబాటుకు ఊపిరులూదిన కారల్ మార్క్స్ పోరాడితే పోయేదేమి లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న గొప్ప నినాదాన్ని ప్రపంచ ప్రజలకు అందించారని ఆ నినాదమే ప్రపంచ వ్యాప్తంగా పలు సమాజాలను మేల్కొపి తిరుగుబాటు బాట పట్టించిందన్నారు. ఆయన రచించిన ది క్యాపిటల్ గ్రంథం వందల సార్లు పునః



ముద్రణ జరిగిందని ప్రపంచంలోని పెట్టుబడి దేశాలు ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయిన ప్రస్తుత పరిస్థితులలో ఆ స్థితి నుంచి బయటపడేందుకు ది క్యాపిటల్ గ్రంథాన్ని అధ్యయనం చేశారని ప్రసాద్ తెలిపారు. ఈ ప్రపంచంలోని అన్ని సమస్యలకు విముక్తి మార్గం మార్క్సిజమేనని మార్క్సిజం అజేయం అజరామరమన్నారు. పెట్టుబడిదారి సమాజం పేక మేడల కూలిపోక తప్పదని ప్రసాద్ తెలిపారు. మార్క్స్ చూపిన బాటలో పయనించడమే ఆయనకు సరైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రా బాబు, పోటు కళావతి, తోట -రామాంజనేయులు, తాటి వెంకటేశ్వర్లు, మేకల శ్రీనివాసరావు, జాగర్లమూడి రంజిత్, గాదె లక్ష్మీ నారాయణ, తాటి నిర్మల, పగిడిపల్లి ఏసు, పోటు పూర్ణచంద్రరావు, శ్రవణ్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

### 18న సిపిఐ జనరల్ బాడీ సమావేశం

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మంజిల్లా జనరల్ బాడీ సమావేశం ఈనెల 18న సిపిఐ కార్యాలయంలో జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు పాల్గొంటారని ప్రసాద్ తెలిపారు. సిపిఐ జిల్లా సమితి సభ్యులు, మండల పట్టణ కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసిలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

### - 17న జిల్లా కార్యవర్గ సమావేశం :

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మంజిల్లా సమితి కార్యవర్గ సమావేశం ఈనెల 17న ఖమ్మంలో జరగనుందని ప్రసాద్ తెలిపారు. మధ్యాహ్నం రెండు గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తదితరులు హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

# హాత్ సే హాత్ యాత్రలో భాగస్వాములు కావాలి

## జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఈ నెల 16న ప్రారంభించనున్న హాత్ సే హాత్ యాత్రలో భాగస్వాములు కావాలని కాంగ్రెస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అఖిలభారత కాంగ్రెస్ ఆదేశాల మేరకు సీఎల్పీ నేతగా ఖమ్మం జిల్లా నుంచి భట్టి విక్రమార్క రాష్ట్రవ్యాప్త పాదయాత్ర నిర్వహించడం గర్వించదగ్గ విషయమని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో నియోజకవర్గం బజార్హత్నూర్ మండలం పిప్పిరి గ్రామంలో ప్రారంభమై ఖమ్మం జిల్లాలో ముగుస్తుందని 39 నియోజకవర్గాలలో 1365 కిలోమీటర్ల మేర యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. యాత్రలో భాగంగా మూడు బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మంచిర్యాల, హైదరాబాద్ శివార్ తో పాటు, ఖమ్మంలో పాదయాత్ర ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజల గుండెచప్పుడు, అవసరాలు, ఆశయాలను కాంగ్రెస్ ఎజెండాగా మార్చుకొని ముందుకు వెళ్తుందని తెలిపారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తమ శక్తి మేరకు సీఎల్పీ నేత బట్టి విక్రమార్కతో కలిసి అడుగులో అడుగు వేయాలని పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.... అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రకు కొనసాగింపు గా సీఎల్పీ నేత, మధిర అసెంబ్లీ నియోజక వర్గ ఎమ్మెల్యే భట్టి విక్రమార్క నిర్వహించ తలపెట్టిన హాత్ సే హాత్ పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. బీ ఆర్ ఎస్ అరాచకాలను రాష్ట్రవ్యాప్తంగా ఎండగట్టడానికి మన ఖమ్మం జిల్లా వాసికి దక్కడం చాలా సంతోషకరమన్నారు. భట్టి విక్రమార్క కి మద్దతుగా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ముందుకు రావాలని కోరారు. నీలో నిధులు నియామకాలు ఆత్మగౌరవం తెలంగాణ లక్ష్యాలు కాంగ్రెస్తోనే సాధ్యమవుతుందని పాదయాత్రలో భట్టి విక్రమార్క ప్రజలకు వివరించనున్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు వైరా నియోజకవర్గ పిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుదుకూరి వెంకటేశ్వర్లు, మలీదు వెంకటే శ్వర్లు, పల్లెబోయిన భారతీచంద్రం, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి, బానోత్ బాలాజీ నాయక్, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా కాంగ్రెస్ నేత మద్ది శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

## రక్త దాన శిబిరంను ప్రారంభించిన మద్ది శ్రీనివాస్ రెడ్డి

**(ఖమ్మంరూరల్/కూసుమంచి-విజయంన్యూస్)**

టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి, పాలేరు నియోజకవర్గ నాయకులు, ప్రముఖ న్యాయవాది, డాక్టర్ మద్ది శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా, ఖమ్మం రూరల్ మండలం, పెద్ద తండ పంచాయతీలోని సాయి గణేష్ నగర్ లో గల, క్యాంపు కార్యాలయంలో అభిమానులు, కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని, ప్రభుత్వ ఆసుపత్రి ఆధ్వర్యంలో డాక్టర్ శుభశ్రీ, డాక్టర్ బాలు ప్రారంభించారు. సుమారు 40 మంది మద్ది అభిమానులు ఈ సందర్బంగా రక్తదానం చేశారు. అనంతరం అందరికి లంచ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు చింతమల్ల రవి కుమార్, మామిడి వెంకన్న, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు హుస్సేన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగండ్ల శ్రీనివాస్ రావు, నాగండ్ల లక్ష్మీనారాయణ, మాజీ ఎంపీటీసీ మాతల రామకృష్ణ , లక్ష్మి నారాయణ, గుడిచుట్టు గోపాల్ రావు, గొర్లె కాపారుల సంఘం ప్రెసిడెంట్ ఆడెపు ఆంజనేయులు, జాలు సార్, పవన్ సార్, పోటు అభిలాష్ చౌదరి, పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు గుమ్మడెల్లి నరేష్, రమేష్, హరినాద్ నాయక్ , రాహుల్ నాయక్, దేవేందర్ నాయక్, అరే మనాకర్ రెడ్డి, తిప్పిరెడ్డి పవన్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, కార్తీక్, మురళి, జయవంత్, కృష్ణ, గుంటూరు నాగరాజు, వేణు, వెళ్తూరీ వీర కుమార్, బొడ్డు ఉమేష్, ఉమా మహేశ్వర రావు గుప్త, , మోర్తాల వీరారెడ్డి, ఆళ్ల సాయి చౌదరి, బత్తుల రాజేష్, సిరిగద్దె రాజేష్, కేతారపు ఉపేందర్, నరేష్, వినోద్, మద్ది సంగిరెడ్డి, వెంకటరెడ్డి, బాబు తో పాటు పెద్ద సంఖ్యలో అభిమానులు , యువత పాల్గొన్నారు

# ఆత్మీయ సమ్మేళనాలకు సన్నద్ధం కండి..

## మళ్లీ కేసీఅర్ ముఖ్యమంత్రి కావడమే లక్ష్యం..

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు జయప్రదం చేయండి..

## దిశా నిర్దేశం చేసిన మంత్రి పువ్వాడ.



**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించనున్న ఆత్మీయ సమ్మేళనాలను బీఆర్ఎస్ శ్రేణులు విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కోరారు. మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా శ్రేణులు సన్నద్ధం కావాలని కోరుతూ ఖమ్మం వీడీవోస్ కాలని క్యాంపు కార్యాలయంలో ముఖ్యులతో మంత్రి పువ్వాడ సమావేశం నిర్వహించారు. ఈ ఆదివారం నుండి ప్రతి వారం టౌన్ ల వారీగా నిర్వహించే ఆత్మీయ సమ్మేళనాలను పార్టీ శ్రేణులు జయప్రదం చేయాలన్నారు. మొదటి వారం 1టౌన్, రెండవ వారం 2వ టౌన్, తరువాత 3వ టౌన్, ఖానాపూరం హవేలీ, రఘునాథపాలెం మండలం వారీగా ఆత్మీయ సమావేశాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా టౌన్ లలో ఉన్న అన్ని శాఖలు, అనుబంధ సంఘాలు, కుల సంఘాలు, ప్రతి క్రియాశీల సభ్యుడు ఆయా సమావేశంలో తప్పక పాల్గొనేలా డివిజన్ బాధ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కేసీఅర్ మళ్ళీ ముఖ్యమంత్రి గా చేసుకుని హ్యాట్రిక్ కొట్టే విధంగా బీఆర్ఎస్ శ్రేణులందరు సన్నద్ధంకావాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీకీ కార్యకర్తలే బలం అని, కింది స్థాయిలో పని చేసే కార్యకర్తల నుండి రాష్ట్ర స్థాయి నాయకుల మధ్య అనుబంధాన్ని బలోపేతం చేయడానికి ఈ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్ కుమార్, టౌన్ పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు, రఘునాథపాలెం మండల అధ్యక్షుడు వీరునాయక్, ఆర్జేసీ కృష్ణా, టౌన్ యూత్ అధ్యక్షుడు దేవవక్తుని కిషోర్ బాబు ఉన్నారు.

# తల్లంపాడులో కాంగ్రెస్‌లో భారీగా చేరికలు

**(ఖమ్మంరూరల్/కూసుమంచి-విజయంన్యూస్)**

ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు, తిరుమలాయపాలెం జడ్పీటీసీ బెల్లం శ్రీను, మండల పార్టీ అధ్యక్షులు కళ్లెం.వెంకటరెడ్డి, తల్లంపాడు గ్రామ సర్పంచ్ యరసాని శివశంకర్ రెడ్డి సుమారు 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరగా, వారందరికి కండువ కప్పి స్వాగతం పలికారు. సపాసని తిరపయ్య మాజీ వార్డు మెంబర్ సపాసని తిరపయ్య, ఖాసీం సాహెబ్,ఎస్ కె.సుభాని, చల్లా. నాగేశ్వరరావు, ఖాదర్ బాబా, యలమందల.లింగయ్య, యలమండల. గోపి నాయుడు, గడ్డిపల్లి భాస్కర్ (ఉపేందర్), బూరుగడ్డ అశోక్, యేగినాటి సాయి చౌదరి, కేతినేని బుచ్చిబాబు, నలమాస ఎర్రమల్లయ్య (బాబ్బాయి), మునగంటి సాయి చారి, పాశం నరసింహరావు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, ప్రజలందరికి ప్రభుత్వ పథకాలు అందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమనే విషయాన్ని ప్రజలందరు గమనించారని అన్నారు. అందుకే ప్రజలందరు కాంగ్రెస్ ను అశీర్వదిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు కుమ్మరి అంబేద్కర్, మాజీ సర్పంచ్ బరిగెల రాంమూర్తి, నూతలపాటి వెంకటేశ్వర్లు, వార్డు నెంబర్లు నూతలపాటి. అప్పారావు, బూరుగడ్డ.మోహన్ రావు ఆవునూరి. ఉపేందర్, తల్లంపాడు గొర్రెల మేకల సంఘం అధ్యక్షులు సోమబోయిన లింగయ్య, పిల్లికండ్ల శేఖర్ ఉపాధ్యక్షులు,సోమనబోయిన సత్యనారాయణ, సిరికొండ లింగయ్య, కుక్కల. అశోక్, గింజిపల్లి బాబు, దమ్మలపాటి భరత్, ఏటుకూరి భాస్కర రావు, కుంచాల రవి, రెంటల. రమేష్, బొడ్డు అచ్చయ్య, పాశం నాగబాబు, బాలకృష్ణ, యాహన్, ఏసొబ్, కార్తీక్, చందు,గోపి, ప్రసాద్, లింగా, గణేష్, శ్రీను, భాస్కర్, సంతోష్,చెన్నయ్య, నరేష్,యాకుబ్,శ్యామ్ ప్రసాద్, శ్రీను,వీరాస్వామి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన్నారు

# బీఆర్ఎస్ డకౌట్ ఖాయం..!

**మొదటి పేజీ తరువాయి..**

మాజీ ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, డాక్టర్ కోటా రాంబాబు తదితర ముఖ్యనేతలు బీఆర్ఎస్ పార్టీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్యే వెంకటవీరయ్య, జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్ రాజ్ లపై నిప్పులు చెరిగారు. సత్తుపల్లిలో జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఏ విధమైన వాగ్దానాలు చేసింది...అవి ఎంత మేర నెరవేర్చిందనే విషయాలను శీనన్న సభా ముఖంగా ఎత్తిచూపారన్నారు. రెండు సార్లు అధికారం ఇచ్చినప్పటికీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలేదని ఆధారాలతో సహా మాట్లాడితే వాటిని జీర్ణించుకోలేని బీఆర్ఎస్ నేతలు నోటికి ఇష్టం వచ్చినట్లు అవాకులు చవాకులు పేల్చుతున్నారని ఆరోపించారు. మంత్రి పువ్వాడ అజయ్ ఓ దగ్గర, మిగిలిన నేతలంతా ఓ దగ్గర విలేకరుల సమావేశాలు వేరువేరుగా ఏర్పాటు చేశారని ఒక చోట కూర్చుని మీడియా సమావేశం పెట్టే సఖ్యత లేని మీరా..? పొంగులేటి గురించి మాట్లాడేది అంటూ విమర్శించారు. మంత్రిని ఓ వర్గం చేసే ప్రయత్నం జరుగుతుందనే విషయం కూడా గ్రహించలేని పరిస్థితిలో మంత్రి ఉన్నారని ఎద్దేవా చేశారు. మూడు లక్షల మంది ఓటర్లు ఉన్న ఖమ్మం నియోజకవర్గంలో 1250 ఇళ్లు మాత్రమే మంజూరు చేశారని దీనిని అభివృద్ధి అంటారా మంత్రి గారు అంటూ విమర్శించారు. సీతారాం ప్రాజెక్టు మొదలు పెట్టి ఏడేళ్లు అవుతున్నా పూర్తి చేయలేదని శీనన్న విమర్శించడం తప్పు అని ప్రశ్నించారు. పెచ్చులు ఉడుతున్న రోడ్లకు ప్యాచ్లు వేయడం, కొత్తగా కట్టిన బస్టాండ్, మున్సిపల్ భవనాలు వర్షాలకు కురవడం అభివృద్ధా అని ప్రశ్నించారు. డబ్బు రాజకీయాలు చేసేదేవరో అర్థమవుతుందని గత ఎన్నికల్లో ఒక సీటు గెలిచి మిగిలిన ఏడుగురు ఎమ్మెల్యేలకు పదవులు, డబ్బులను ఆశ చూపించి పార్టీలోకి లాక్కుంది మీరు కాదా అని ఘాటు విమర్శలు చేశారు. శీనన్నది ప్రజాబలం... మీది మదబలం అనే విషయాన్ని గుర్తెరగాలని సూచించారు. తెదేపాలో ఉంటూ కాంగ్రెస్కు కోవర్టుగా పనిచేసిన సండ్రకు శీనన్న గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా? ఆంధ్రసరిహద్దులో లిక్కర్ దందా, జూదం, కోడి పందాలతో పబ్బం గడుపుకునే సండ్రనా శీనన్న గురించి మాట్లాడేది ఎవరైనా వింటే నవ్విపోదురుగాక..! పొంగులేటి శీనన్న దయతో జెడ్పీచైర్మన్ గా ఎదిగిన లింగాల కమల్ రాజు నీతి, నిజాయతీ, విశ్వసనీయత గురించి మాట్లాడటం చూస్తుంటే హాస్యాస్పదంగా ఉందన్నారు. దళిత నాయకుడిగా ఎంతమందికి మూడు ఎకరాల భూమిని ఇప్పించావని లింగాల కమల్ రాజును ప్రశ్నించారు. ఒకటి మాత్రం నిజం రాబోవు కురుక్షేత్రంలో శీనన్న సునామీలో బీఆర్ఎస్ నేతలంతా కొట్టుకుపోవడం ఖాయమంటూ సమావేశాన్ని ముగించారు.

# ప్రభుత్వాన్ని దింపాలని రంకెలేస్తే దిగిపోతుందా..

**మొదటి పేజీ తరువాయి..**

(. జమ్మిగూడెం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు గారితో కలిసి ప్రారంభించారు. అనంతరం అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీఏ సబ్ యూనిట్ కార్యాలయం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమగ్రాభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పటిష్ట ప్రణాళికతో పని చేస్తుందని, అభివృద్ధి, సంక్షేమం ను సమన్వయంతో సమానంగా చేసుకుంటూ ముందుకు సాగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని క్షేత్ర స్థాయిలో అమలు అవుతాఉంటే మీకు కనిపించకపోవడం విచారకరమని, పైగా వాటిపై స్పష్టమైన అవగాహన లేకుండా అవాక్కులు చవాక్కులు పేలడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ ను నాశనం చేయలని కొందరు బయలుదేరారని, మీరు కంటున్న కలలు ఎప్పటికీ పగటి కలలుగానే మిగిలిపోతాయని, తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ గారే శ్రీరామరక్ష అని అన్నారు. రైతుల కోసమే సీతారామ సాగర్ ప్రాజెక్ట్ ను కడుతున్నారని, ఆయా పనులు నిర్విరామంగా కొనసాగుతున్నారని, తగిన సమయంలో ప్రాజెక్ట్ పూర్తి చేసి గోదావరి జలాలను రైతులకు అందిస్తామని స్పష్టం చేశారు. ఆ ప్రాజెక్ట్ కోసం మీకు రందిపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజల కష్టాలు పడుతున్నారు అని మాట్లాడుతున్న నీవు మొన్నటి వరకు ఇదే ప్రభుత్వంలో బాధ్యత గల పదవిలో ఉన్నపుడు ఎందుకు మాట్లాడలేదని, ప్రజల కష్టాలు పడుతున్నారు అని నేడు కొత్త పలుకులు అనుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. నువ్వు పదవిలో ఉన్న సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చేసింది ఏమి లేదని, తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవని గుర్తు చేశారు. పార్టీ నీకు కల్పించిన అన్ని అవకాశాలను దుర్వినియోగం చేసి స్వలాభం కోసం, వ్యక్తిగత ప్రయోజనాల కోసం వడుకున్నావని ధ్వజమెత్తారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధి చేసిన ప్రజాప్రతినిధుల జాబితాలో నీ పేరు లేదని, జిల్లాను నువ్వేదో తీర్చిదిద్దినట్లు ఉపన్యాసాలు దంచితే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరన్నారు. మిమ్మల్ని చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఇక నైనా మీ పరిధిలో మీరు ఉండటం మంచిదన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అశ్వరావుపేట ముఖ ద్వారంగా ఉన్నందున దీనికి సముచిత స్థానం కల్పిస్తామని, రానున్న 4నెలల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టి వెలుగు జిలుగులతో సుందరీకరిస్తామని పేర్కొన్నారు.

# ప్రజల సంక్షేమాభివద్దే లక్ష్యంగా పనిచేయాలి

**మొదటి పేజీ తరువాయి..**



నియోజకవర్గంలోని ప్రభుత్వ అధికారులతో మణుగూరు లోని ఇల్లందు గెస్ట్ హౌస్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు.. నియోజకవర్గం లోని అన్ని శాఖల అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.. నియోజకవర్గం లోని ఏడు మండలాల్లో అభివృద్ధి పై వివరాలు సేకరించారు.. నియోజక వర్గం అభివృద్ధి కి ప్రభుత్వం నుండి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేపించానని .. అవి ప్రజలకు ఉపయోగపడేలా ప్రతి అధికారి పనిచేయాలని అన్నారు.. అలాగే నియోజక వర్గం లోని పెండింగ్ పనుల వివరాలు తెలియచేసి త్వరితగతిన పూర్తి చేసాలా ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.. అనంతరం నియోజకవర్గం లో ఇంకా ఎటువంటి అవసరాలు ఉన్నాయో ప్రతిపాదనలు పంపించాలని.. అందరూ కలిసి ఎలా పని చేయాలో అధికారులకు దిశా నిర్దేశం చేశారు..

# బిజెపి మండల అధ్యక్షుడికి సండ్ర పరామర్శ

**(సత్తుపల్లి-విజయం న్యూస్):**

సత్తుపల్లి పట్టణానికి చెందిన బిజెపి మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్ ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలుకు గాయమై నడవలేని స్థితిలో ఉండటంతో సత్తుపల్లి పట్టణ వార్డు అధ్యక్షులు బెల్లంకొండ రాము ద్వారా విషయం తెలుసుకున్న శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మంగళవారం శ్రీనివాస్ నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం త్వరగా కోలుకోవాలని తెలపటమే కాకుండా ఏదైనా అవసరం అయితే ఫోన్ ద్వారా సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమమహేశ్వరరావు,ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి , వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్, రవీందర్ రెడ్డి , మల్లూరు అంకమ్మ రాజు, వనమా వాసు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు రఫీ, తెలగారపు సతీష్ తదుతరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు 20 కుర్చీల వితరణ

**ఏన్కూర్, మార్చి 14 (విజయం న్యూస్)**

స్థానిక కస్తూరిబా గాంధీ విద్యాలయానికి మంగళవారం పరీశ సీతారత్నం ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య 20 కుర్చీలను వితరణగా అందజేశారు. అదేవిధంగా పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు పరీక్ష ఫ్యాడ్లు, పెన్నులను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాభావాన్ని కలిగి ఉండాలని కోరారు. ట్రస్ట్ సభ్యులు చేస్తున్న కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, ట్రస్టు సభ్యులు మహంకాళి, స్వరాజ్యలక్ష్మి, ట్రస్ట్ సలహాదారులు మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# బాలికలకందరు చదవుల్లో సక్సెస్ కావాలి

**మొదటి పేజీ తరువాయి..**

అదేవిధంగా గంధం కృష్ణయ్య కుటుంబాన్ని పరామర్శించారు. పుణ్యపురం గ్రామంలో వాకదాని కృష్ణయ్య కుమారుడు చనిపోయి నందున వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదే గ్రామంలో కంభంపాటి సురేష్, వాకదాని చిన్న వెంకయ్య కుటుంబాలను పరామర్శించి భవిష్యత్తులో వారి కుటుంబాలకు అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట బొర్రా రాజశేఖర్, బానోత్ విజయబాయి, వైరా మున్సిపల్ చైర్మన్ సూతగాని జైపాల్, వైరా మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు గుమ్మా రోశయ్య, వైరా మాజీ జెడ్పిటిసి తూము వెంకటేశ్వరావు, నాయకులు మిట్టపల్లి నాగి, ధర్నా రాజశేఖర్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, ఇటుకల మురళి, మత్స్య సహకార సంఘం అధ్యక్షులు షేక్ రహీం, కన్నెగంటి హుస్సేన్, పోటు మధు, సామినేని నాగు, కొరివి నరసింహారావు, రాచర్ల శీను, శీలం సురేందర్ రెడ్డి, మచ్చ రామారావు, రేచర్ల సత్యం, జాలాది రామకృష్ణ, ఐలూరి మోహన్ రెడ్డి, పంది సైదులు, కన్నెగంటి వెంకటేశ్వర్లు, తిరుపతి శ్రీను, బండారి తిరుపతిరావు, మోదుగు లక్ష్మయ్య, సంగేపు వెంకన్న, ఏదునూరి వెంకన్న, గుడిపూడి రామకృష్ణ, రేమళ్ళ గాంధీ, పర్సావెంకట్, శ్రీరాములు, బొగ్గుల వాసిరెడ్డి తదితరులు ఉన్నారు.

# చింతకానిలో వదువరులను ఆశీర్వదించిన పొంగులేటి




**(చింతకాని/ఖమ్మం-విజయం న్యూస్) :**
ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి చింతకాని మండలంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా నర్సింహాపురం, చింతకాని, పాతర్లపాడు గ్రామాలను సందర్శించారు. ఆయా గ్రామాలలో జరిగిన వివాహాది శుభకార్యక్రమాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా అందించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో పొంగులేటి వెంట సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు, బాబు రెడ్డి, కిలారు మనోహర్, సారిక సైదులు, గోవిందరావు, మందడపు శ్రీనివాస రావు, గోగుల శ్రీనివాస రావు, ఎస్.కె రహ్మతుల్లా తదితరులు ఉన్నారు.

**- బోనకల్ మండలంలో పర్యటించిన పొంగులేటి**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి బోనకల్ మండలంలో మంగళవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా బోనకల్ మండలంలోని తూటికుంట్ల, లక్ష్మీపురం, గోవిందాపురం, ఆళ్ళపాడు, మోటమర్రి గ్రామాలను సందర్శించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ఆళ్ళపాడు గ్రామం లో నీళ్ళు లేక ఎండిపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డాక్టర్ కోటా రాంబాబు, ఉమ్మినేని కృష్ణ, మందడపు తిరుమలరావు తదితరులు ఉన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం పార్టీ

**తిరుమలాయపాలెం, మార్చి 14 (విజయం న్యూస్)**
తిరుమలాయపాలెం మండలం లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంబించిన తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు కొండబాల కరుణాకర్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ నాయకత్వంలో ఖమ్మం పార్లమెంట్ పరిశీలకులు మాజీ శాసన సభ్యులు కాట్రగడ్డ ప్రసూన ఆదేశాను సారం తిరుమలాయపాలెం మండలం లోని పిండిప్రోలు శివారు పాపాయగూడెం, బచ్చోడు, జూపెడ వివిధ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. గతంలో ప్రజలకు బడుగు బలహీనవర్గాలకు పలుసంక్షేమ కార్యక్రమాలు అందించిన స్వర్గీయ నందమూరి తారకరామారావు సేవలు అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన సేవలను అభివృద్ధిని కరపత్రాల ద్వారా అలాగే సభ్యత్వ నమోదును ఇంటింటికి ప్రచారం చేస్తున్న తెలుగుదేశం పార్టీ ఈ సందర్భంగా జిల్లా నాయకులు కొండబాలకరుణాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వలనే వెనుకబడిన జాతులకు రాజ్యాధికారం వచ్చిందని పలువురు నాయకులుగా మంత్రులుగా పని చేసారని ప్రజలకు వివరించారు మండలం లోని అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం చేయాలని మండల నాయకులకు గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులకు ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆర్డినేటర్ నామా ప్రసాద్, మండల నాయకులు ఇస్లావత్



ప్రసాద్, పుసులూరి రమేష్, ఎల్ది శోబన్ రావు ,వీరెల్లి శ్రావణ్, గడిపూడి రాజేష్ , బొల్లికొండ హనుమంతు, నామా ప్రభాకర్, నామా పున్నయ్య గోకినపల్లి సత్యం, గ్రామా శాఖల నాయకులు రేపాకుల మధుసూదన్, రేపాకుల అచ్చయ్య గుంటి వెంకన్న, గుంటి రామక్రిష్ణ, పిడియాల బుచ్చయ్య, పిడియాల సీతారాములు, పిడియాల అయోధ్య, గుంటి సుధాకర్, గుంటి యుగందర్, అయితన బోయిన భూపాల్, బచ్చోడులో గొర్రెపాటి క్రిష్ణమోహన్, శ్రీశైలం, రాంచంద్రు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# టిబి నిక్షయ్ దివాస్ హెల్త్ మేళా

**ఏన్కూర్, మార్చి 14 (విజయం న్యూస్)**



ఏన్కూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని తూతిక్క లింగన్నపేట హెల్త్ అండ్ వెల్ సెంటర్లో డాక్టర్ రాములు నాయక్ గారి ఆధ్వర్యంలో టిబి నిక్షయ్ దివాస్ హెల్త్ మేళా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శివరాజు టిబి ట్రీట్మెంట్ సూపర్వైజర్ వై సురేష్ మాట్లాడుతూ టీబీ వ్యాధి లక్షణాలు గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగింది గ్రామంలోని ప్రజలలో టీబీ వ్యాధిపై అపోహలను తొలగించడం జరిగింది మందులు వాడుతున్న వారి గృహాలను సందర్శించి వారి కుటుంబ సభ్యులకు స్క్రీనింగ్ చేసి టీబి లక్షణాలున్న వారి కల్లె నమూనాలు సేకరించి స్కూల్ విద్యార్థులకు టిబి వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో టిబి ల్యాబ్ సూపర్వైజర్ సంజయ్ కుమార్ లలిత కుమారి, అరుణ స్కూల్ ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# జోరుగా సాగుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్ర

## గడప గడపకు మాజీమంత్రి సంభాని

**తల్లాడ మార్చి 14 (విజయం న్యూస్):**
నియోజకవర్గంలో 17వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గం తల్లాడ మండలంలోని పినపాక, కేశవాపురం, మంగాపురం, అంబేద్కర్ నగర్ గ్రామాలలో మాజీమంత్రి, ఏఐసిసి సభ్యులు టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఇంటి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ సందేశాన్ని చార్జిషీట్ ని పంచుతూ 9 ఏళ్ల దొరల పాలనలో ఏ ఒక్కరికి ఇల్లు రాలేదని, కరెంట్ బిల్లులు మోత మోగుతుందని, గ్యాస్ సిలిండర్ ధర ఆకాశానంటిందని , నిత్యావసర సరుకులు అందడం లేదని, పంటకు గిట్టుబాటు ధర రాలేదని ప్రజలు తమ గోడును తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాపా సుధాకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్, కిసాన్ సెల్ కృష్ణారావు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రావు, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు కంటికి కనబడటం లేదా:ఎమ్మెల్యే సండ్ర

**(సత్తుపల్లి- విజయం న్యూస్) :**
పేదరికమే గేటు రాయిగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ప్రభుత్వ పై విమర్శలు చేస్తూ ఉన్నారా, ప్రభుత్వ పథకాలు కంటికి కనిపించడం లేదా అని ఘాటుగా విమర్శించారు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మండల పరిధిలోని రామానగరం గ్రామానికి చెందిన ఒంటెద్దు వెంకటేశ్వర్లు ప్రమాదం చేస్తూ మరణించగా వారికి బీఆర్ఎస్ సభ్యత్వం ఉండటంతో ఇటీవల విడుదలైన రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కులు ఆయన సతీమణి సరోజినీ కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో 14 రకాల పింఛన్లతోపాటుగా రైతులకు రైతు బీమా, రైతుబంధు, కెసిఆర్ కిట్టు,తో పాటు ఈ నేల చివరి లోసొంత స్థలంలో ఇల్లు నిర్మించుకోవడానికి మూడు లక్షల రూపాయలు అందజేస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు, పథకం అమలు సత్తుపల్లి మండలం రామానగర్ నుంచి ప్రారంభం అవుతుందని, దీనితోపాటుగా సత్తుపల్లి నియోజకవర్గంలో ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, రామానగరం గ్రామానికి 2.50. రెండున్నర కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు మంజూరు చేసిందన్నారు, ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి జరుగుతుంటే రాజకీయ పార్టీలకు అభివృద్ధి కంటికి కనపడటం లేదా కావాలని నటిస్తున్నారా, అని విమర్శించారు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు వనమా వాసు, కలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

